గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 | హైద్రాబాదు—దక్కన్. | REGISTERED No. M. 2185

సంపుటము ౨ { ప్రభవ సంవత్సర పుష్య బ॥ ౪ బుధవారము (౧౧ జనవరి ౧౯౨౮) } సంచిక ౭౭

నా కాంగ్రెసు యాత్ర

(ప్రత్యేక విలేఖరి)

శుక్రవారము (౧౯—౧౨—౨౭) నాడు మద్రాసు పాసెంజరులో బెజవాడ మార్గముగా చెన్నపట్టణము వెళ్లుటకై హైదరాబాదు స్టేషనుకు పోయితిని. అంతకు ముందే అచ్చట [illegible] మహమ్మదు అలీగారి దర్శనమయ్యెను. ఒక మాస్టరు మిత్రుడు వారితో నన్ను పరిచితునిగ జేసిరి. "తుమ్‌తో హమారే భాయీ ఖద్దర్ పోష్ హై (మీరు మా సోదరులు ఖద్దరు ధరించువారు)" అని సంతోషమును వెలిబుచ్చిరి. తరువాత స్టేషనుకింకను కొందరు కాంగ్రెసు యాత్రికులు వచ్చి బండిలో నెక్కిరి బండిసాగెను.

సికింద్రాబాదు

హైదరాబాదు నుండి వెళ్లుచున్న డెలిగేట్లలో ౨౫ మంది కొరకు రిజర్వు చేయబడిన సెకండు, థర్డు క్లాసు డబ్బా యిచ్చటి నుండియే వేయబడి యుండెను కనుక అట్టి వారందరిచ్చటికే వచ్చిరి. దేశభక్తాగ్రేసర నాయకు, పండిత కేశవరావు, పాండురంగరావు శాస్త్రి, పండిత [illegible] రావు, ఆలంపల్లి వెంకటరామరావు గారు, హైదరాబాదు కాంగ్రెసు కమిటీ కార్యదర్శులు, [illegible] రత్నముగారు వచ్చి రిజర్వు బండి [illegible] ఆంధ్రలోని రాజ్య కాంగ్రెసు [illegible] నాకు [illegible] గేటు [illegible] లో సందేశము. అట్టి సమయమున రిజర్వులో [illegible] మహమ్మదీయ [illegible] కారి—బంగ్లాదు [illegible] కొతోలును—బలవంతముగ వచ్చి బండిలో కూర్చుండెను. బండికదలెను. పాండురంగరావు శాస్త్రిగారు వెంటనే బండిలోని అలారం గొలుసును లాగి ఆపివేసిరి. స్టేషను మాస్టరు వచ్చి ఆ అధికారిని ఆ బండి నుండి వెళ్ల ప్రయత్నము మీద వెడలింపబడెను! బండి తిన్నగ బయలుదేరి సాగెను.

జనగామ

ఇచట కొందరు మహాశయులు వచ్చి కాంగ్రెసు ప్రతినిధుల దర్శించి యుత్సాహము ప్రకటించి వెళ్లిరి.

వరంగల్లు

హనుమకొండ రాజరాజ నరేంద్రాంధ్రభాషా నిలయము యొక్కయు, వరంగల్లులోని శబ్దానుశాసనాంధ్రభాషా నిలయము యొక్కయు పక్షమున, శ్రీయుతులు వనపర్తి రంగరావు, టి వరదరాజులు. వెంకటపతిరావు [illegible] శ్రీ [illegible] ఆంధ్ర సోదరులను పూలహారములచే సత్కరించిరి. [illegible] ప్రముఖులను దెచ్చి వారు [illegible] డాక్టరు [illegible] కేశవరావు దేశభక్త నాయకు గార్లు పుష్పహారాలంకృతులైరి. పరంగల్లు వారు ధార్మిక గౌరవమును గల ఆంధ్ర నగరమునకు తగిన విధముగ తమ యుత్సాహమును ప్రకటించి ఆంధ్రులందు జీవము గలదని నిరూపించిరి. తరువాత

గార్ల

ఆశీల వెంకటేశ్వర గ్రంథాలయ కార్యనిర్వాహకులు గుంపుగా వచ్చి వికసించిన మోముతో [illegible] నాయకుల పుష్పహారాలంకృతుల జేసి వారి ఆశీర్వాదముల బడసిరి తదుపరి

ఖమ్మముమెట్టు

సందలి విద్యార్థి సమాజ గ్రంథాలయమువారు పలువురు స్థానిక ప్రముఖులతో స్టేషనునకు వచ్చిరి. శ్రీయుత అనంతరామయ్య బి ఏ. గారి యొక్కయు, వారి మిత్రుల యొక్కయు యుత్సాహము ప్రశంసనీయముగ నుండెను. నాయకాగ్రేసరులను వారు పుష్పమాలలచే గౌరవింపబడిరి. ఖమ్మముమెట్టు [illegible] జీవము కలదుగదా యని నాయకులు సంతసించిరి.

ఏలూరు స్వాగతము

స్టేషను ప్లాటుఫారము నిండిన్యక్యము, స్త్రీలో స్వయముగను ప్రేమతోసంసిద్ధపడినట్టుండెను. ఆడి నటువంటి పెద్ది ప్లాటుఫారాలా విద్యార్థులు జాతీయగీత బహిరంగముగా పాడుచు నిలిచి నాయకులకు ప్రణామములొనర్చిరి. ప్రాచీన వేదసంపన్నులగు పండితులు కుమారు గోవిందు, వాయసుల దర్భా పెద్దికివచ్చి, ప్రాగ్దేశము సౌభాగ్యమునకు వేద మంత్రములను మన్నిగిరియోగి పొంది ఆశీర్వదించిరి. పుష్పమాలలచే నాయకుల కంఠములు అలంకరింపబడెను. నారింజ పండుమ రసమును ప్రతినిధులకు పంచిపెట్టబడెను. బండి ౧౦ నిమిషములే నిలిచి యుండినగడువ లోపున బ్రాహ్మణులు ఫలహారములతో బండిలో నెక్కి బెజవాడవరకు వచ్చి దారిలోని గంగినేని, కొండపల్లి స్టేషనులందు, ఒక్కొక్కరైన కొనుగులకుండునట్లు ప్రతినిధులందరకును ఫలహారము అందించిరి. ఏల్లూరు నాయకులలోని ప్రముఖులు పండిత కూడపాటి కమలరావు, జమలాపురపు వేంకట కృష్ణారావు, సూర్యం దేశ్వరరావు వేంకటరామారావు గార్లు మున్నగువారు పలువురు ప్లాటుఫారము పైకివచ్చి నాయకుల దర్శించిరి. ఈ గ్రామమువారు చూపిన సద్భావమును, దేశాభిమానమును ప్రతినిధులు పలుమార్లు ప్రశంసించిరి.

బెజవాడ

సాయంత్రము ౬ గంటలవరకు రైలు బెజవాడ చేరెను. రిజర్వుడిపార్టుమెంటు విడదీసి ప్రత్యేకముగా బండి నొక మార్గమువలన సమీపమున చేర్చిరి. ప్రతినిధులు వారి కృష్ణానది ఆనకట్టను, నగరములోని ప్రదేశములను చూచివచ్చి రామమోహన గ్రంథాలయములోని భోజనశాలయందు భుజించి రాత్రి ౧౨ గంటల వేళ కలకత్తా మెయిలులో నెక్కి శనివారము ఉదయము ౯ గంటల సమయమునకు చెన్నపట్టణము చేరిరి. సెంట్రలు స్టేషను వద్ద కాంగ్రెసు వాలంటీర్లు మన ప్రతినిధులకు సహాయమొనర్చి, వారిని మోటారు బండ్లలో బసలకు చేర్చిరి.

౪౨వ దేశీయ మహాజనసభ

గాంధీమహాత్ముని భావములు

హిందూ మహమ్మదీయ మైత్రి

హిందూ మహమ్మదీయ మైత్రిని గలిగించుటకు ముఖ్యముగ కృషిసలిపి నందుకు డాక్టరు అన్సారీ, ఢిల్లీ మదనమోహన మాలవ్యాగార్లను నేను ప్రత్యేకముగా నభినందించెదను. సభలో గోచరించిన పరస్పర విశ్వాసము చేయు ఉభయులలోను నిరంతరమును ప్రార్థించుచుండుము గాక యని కోరెదను. తీర్మానము విషయ నిర్ణయ సంఘసభలోను కూడ సామరస్యమును ఘటించినది. దీనియందు విదితమైన హృదయ పరివర్తనమే యీ పరివర్తనము మహాసభ దేశమునకు కల్పించిన ఆయుర్బల మూర్తి స్పష్టము ప్రస్తుత పరిస్థితులలో నేను సా

త్వరలోనైన వానిలో ప్రేక్షకుడైనట్టి నేను ప్రత్యేకముగా పాటి సుప్రసిద్ధులను. సైగను మాత్రమే చూపగలుగుదును. దీని వలన మంచిలాభము కలుగుటకు కిప కోరిన గలదు. కాంగ్రెసువారి విజ్ఞప్తి చేయుటయందలి హిందూ మహమ్మదీయుల హృదయములలో మహమ్మదీయుల నప్పుడు ప్రతిధ్వనిని కలిగించ గలిగినచో రెండు మతములవారు కోరిన సౌకర్యముల గూర్చి పరస్పరము సౌహార్దముతో నారు చూపగలిగినచో శాంతి చేకూరగలదు. స్వరాజ్యమును గూడ సులభముగనే దక్కగలదు. ఎన్నడును బ్రిటిషు ప్రభుత్వ దురభిమానముతో బ్రిటిషు వారి పశుబలమును గూర్చి భారతజాతికి కట్టుమాట దంభముతో పలుకుచున్నందులకు మన దేశీయులు తమతమలోని సోదర కలహములవలన కలుగుచున్న నష్టమును సమగ్రముగ గ్రహించి ఆగుటకు తగినట్లు చేయలేక గడచినచో యుండియూ మంత్రికి భారతీయులమగు మనము తగిన ప్రత్యుత్తరము నిచ్చినవారమగుదుము. అత్యంతావసరమగు నీసామరస్యము సిద్ధింపవలెనన్నచో డాక్టరు అన్సారీగారు శాంతిదూతల వర్గములను నిర్మాణముచేసి ఉత్తరువుల నొసగి శాంతి సందేశమును ప్రజలకు బోధించి వారి ఆమోదమును బడయుటకు దేశభాగములకును పంపవలసి యుండును. ఈ పనిని చేయుటకు తగిన సామగ్రియు మనకున్నదా? బుద్ధిసామర్థ్యమును, ఆసక్తియును, ధైర్యమును గల బోధకులు చాలినంది లభించెదరా? అట్టి వారు చాలినంత లభింతురనియే మన నమ్మకము.

విషయనిర్ణయ సంఘసభ

విషయ నిర్ణయ సంఘసభలలో నొక దానికిని కూడ నేను హాజరుకాలేక యుండినను గారి ఆ సంఘసభలలో జరిగిన గుర్తింపని ప్రసంగములను చేదయ్యే యుండు అత్యాశకముగ నుండెనని యును అవిధేయత మృగా నుండెనని యును నేను గ్రహించగలిగితిని. గొప్ప ఫలితములతో గూడిన తీర్మానములు కొన్ని ఆమోదితములుగాను ఏకగ్రీవముగను సభలో నమోదించబడెను. వానిని గూర్చి సాక్ష్యముగా చర్చింపనుంచి సభకు రాజీపడుటయు గూడ జరిగినది. ఏదయు నిశ్చయింపబడిన సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానము యీ వత్సరము వారు పూర్తి ఏకగ్రీవముగానే ఆమోదింపబడెను. దానిలోని మాటలు కొన్ని మార్పులు కొందరతో సిద్ధపరుపబడెను. ఏకాభిప్రాయముగా నామోదింపబడెను. బ్రిటిషు బహిష్కరణ తీర్మానము గూడ ఏకగ్రీవముగానే అమోదింపబడెను. తాము నెరవేర్పజాలమని గ్రహించి యుండియు నిట్టి తీర్మానములను ప్రతివత్సరము మహాసభ నామోదించుచున్నచో మహాసభ కష్టమున్నట్లు తెల్పువారగుదురు. వీనివలన మన అసమర్థత లోకమునకు వెల్లడియగును గాన విమర్శకులు మనలను పరిహసించెదరు. ప్రతిపక్షులు తృణీకరించెదరు. బ్రిటిషు సరకులను బహిష్కరింప వలెనని కాంగ్రెసువారు కోరు వీడల అట్టుల చేయుటకు వారికి సమగ్రముగ హక్కు గలదు. కాని దేశమునందలి ప్రజాప్రతినిధి సభ యన్నిటిలోను కాంగ్రెసు ప్రధానతమముగా నుండునందున తాము సాగింపజాలని బెదరింపు పలుకులను పలికి మహాసభ నపఖ్యాతి పాలుచేయుటకు వారికి హక్కులేదు. కాంగ్రెసు సభలో చేయబడిన తీర్మానములు అనుష్ఠాన సాధ్యములు కాకపోయినను ప్రజలవలన నామోదింపబడకపోయినను ప్రజలఅభివృద్ధికి సంబంధించి యుండక పోయినను కాంగ్రెసువారు నియమములను పాటింపక పోయినను తాము దేశసేవకులమని వారు గ్రహింపజాలక పోయినను వెనుకనున్న రీతిని వెంటనే సంకల్పింప బడినరీతిని మహాసభ అప్రతిహత శక్తి సంపన్నము కాజాలదు. సభ్యులు కట్టుబాటును మర్యాదను

మానవ సాధారణమగు నిష్కపట్యమును విధేయతను కలిగి యుండవలెను. ప్రపంచము నందితర దేశముల లో పార్లమెంటులలో సభ్యులగువారి కట్టిపాకులను బాధ్యతలను సేవావకాశములు నుండుటలో భారతకాంగ్రెసు సంఘసభ్యులకు గూడ నిట్టి శిక్షణవు గాని ప్రస్తుతము యీ సంఘములలోని యువకుల స్థితికే దిగజారి యున్నారు.

అఖిలభారత ప్రదర్శనము

సనాతన సంఘమువారు తమ ఆదరణ క్రింద అఖిలభారత ప్రదర్శనమున కొసగబడిన యీ ప్రదర్శనమును జరుపుట కనుమతినిచ్చి దాని నాపాదించుట మిక్కిలి హర్షదాయకము. ఆ ప్రదర్శనము విదేశ వస్తువులను బ్రిటిషు దేశపు సామగ్రులను చాల హెచ్చుగ నమర్చబడెను. స్వదేశవస్తువులు కొద్దిగ నుండెను. స్వదేశీ దీక్ష వహించి ప్రచారము చేయుచున్నట్టియు బ్రిటిషు సరకులను బహిష్కరింప గోరినట్టియు కాంగ్రెసు పేరుతో కాంగ్రెసు ఆదరణ క్రిందను యిట్టి ప్రదర్శనము జరుపబడగునా? కాంగ్రెసు తత్వమునకిది భంగకరము. గత కొలది యేండ్లనుండియు జరుగుచున్న ఖద్దరు స్వదేశీ ప్రదర్శనములకిది ప్రత్యక్ష విరుద్ధము. ఈ తెల్లము నెరుగక కాంగ్రెసు సభ్యులెవ్వరును గూడ మరల ప్రాముఖ్యముగా నాపాదింప జాలరనియే నేను నమ్మెదను. ఆలోచన లేకపోవుట శ్రద్ధలేకపోవుట చాలా యెను [illegible] పోవుట మున్నగు వాని కలసనే యిది యిట్టుల జరిగెనని నేను తలంచెదను. ఇది చాల ఆప ఖ్యాతి కలిగించునని స్పష్టముగ నేను చెప్పకతప్పదు. ఇక ముందైన సనాతన సంఘములు జాగరూకతను వహింపవలెను అని మహాత్ముడు వ్రాసెను.

(ఆంధ్ర)

సాధు వాస్వానీ సందేశము

యువజన మహాసభలో తుది దినమున శ్రీ సాధు వాస్వానీ యిట్లు సందేశ మొసగెను — యువక మహామండలికి ప్రణామిల్లుచున్నాను. మీరు దేశ నిర్మాతలు. మీ పవిత్రోద్యమము వలన మీ మాతృదేశము పూర్వ యుగంబుల వలె ఉన్నత స్థానముల నొందగలదు. నేషనల్ కాంగ్రెసు దేశమునకు గావించుచున్న సేవ మహత్తరమైనది. మీ యువ మండలి కూడ నట్టి జాతీయ సేవ్యముమవందు ప్రాముఖ్యము వహింపగలదు. జాతీయాభ్యుదయము మీ యాశీర్వాదముల నభిలషించుచున్నది. నేను కృషీవలుడను. మీ హృదయక్షేత్రములందు విశ్వాస బీజములను నాటెదను. విశ్వాస మెవని యందు దేవునిపై! మీయందును మీరు విశ్వసింపుడు. భారతవర్షము యొక్క భవిష్యత్తునందు విశ్వాసము. భారత భవితవ్యమునందు విశ్వాసము. ఋషుల సందేశమునందు విశ్వాసము. పూర్వకాలపు భారతవర్ష మహర్షుల సందేశమునందు విశ్వాసము. ఈ విశ్వాస బీజమునకు ఏమి పోషకము. నేను మీకొక మంత్రము నుపదేశించెదను. వ్రాసుకొనుడు. మీరు భారతవర్షము నాది? మీ శరీరములు మీవి కావు. అవి మీ మాతృదేశమునకు జెందినవి. కావున వానిని విశుద్ధముగ శక్తియుతముగ నుంచుడు. మీ మనస్సులు మీ దేశమునకు జెందినవి. కావున మీ దేశ సంప్రదాయములను నవీన విద్యాధారలను మనోగతము చేసికొనుడు. మీ చిత్తములు దేశమునకు జెందినవి. కావున వానిని దేశమున కర్పించి నిర్భీత చేష్టాపరులగుడు. మీ యౌవనపుష్పములను మీ తల్లికి. కావున మీరలను మీ తల్లి సంతానమని తెలిసికొని వారి సేవ యందు నిమగ్నులగుడు. మీ రాష్ట్రము చాల గొప్పది. మీ మేధాశక్తి చాల యెక్కువైనది. కాని అస్పృశ్యతా దోషమొకటి మహాభారముగ మిమ్ములను త్రొక్కివేయుచున్నది. దీనిని తొలగించుటకు సేవకులుగ పనిచేయుడు. మీయందొక మహాశక్తి గర్భితమై యున్నది. దానిని ప్రబోధించి మాతృదేశారాధనకై అర్పింపుడు. మీ శక్తి యుండె, మీ దేశము తిరిగి యౌవన పంక్తిపై నూతన శక్తితో విరాజిల్లగలదు.

ఆరవ ఆంధ్రదేశ కళావంతుల సంఘ సంస్కరణ సభ

ఏలూరు (పశ్చిమ గోదావరి)

(విలేఖరి)

ఆరవ ఆంధ్రదేశ కళావంతుల సంఘ సంస్కరణసభ ఈనెల [illegible] లో శ్రీయుత, యన్. శ్రీనివాసులుగారు బి. ఏ. బి. యల్. జిల్లాబోర్డు ప్రెసిడెంటు (అనంతపురం) వారి యాజమాన్యమున ఏలూరునందు జరిగెను. సుమారు [illegible] స్వసాంఘికుల ప్రముఖులు వారలేగాక ఆడు స్త్రీలు కూడా వచ్చి అన్ని ప్రాంతములనుండి విచ్చేసి పలువురు సభలో పాల్గొనిరి. మిగుల సంతోష దాయకము. ఈ తరుణమున స్వసాంఘికులలో ప్రముఖులు శ్రీయుత బండి శ్రీహరి రావు నాయుడుగారు డిప్యూటి కలెక్టరు, శ్రీయుత చదలవాడ గోపాలరావుగారు ప్లీడరు మొదలగువారు, సురిచిల ముఖ్యముగా యితర సాంఘికుల నుండి శ్రీ [illegible] రామచంద్రరావు పంతులుగారు శ్రీయుత మోతే గంగరాజు జమీందారు శ్రీయుత మోతే నారాయణరావు జమీందారు గారు, శ్రీయుత బడేటి వెంకట్రామయ్య నాయుడుగారు మ్యునిసిపల్ వైస్ చైర్మెన్ మొదలగు పురప్రముఖులు విచ్చేయ సభ జయప్రదముగా నెరవేరెను.

ఉదయము కొంత కాలముకు బాలుర జాతీయ గీతములు పాడగా [illegible] బడిన సభ సరిగా $10\frac{1}{2}$ గంటలకు మహాసభ ప్రారంభింపబడెను. బాలికా పాఠశాల బాలికలచే ప్రార్థనా గీతములతో ప్రారంభమైనదనుట మిగుల శుభసూచకము. ఆహ్వాన సంఘాధ్యక్షులగు శ్రీయుత కొమ్మ [illegible] గారి యొక్క ఆహ్వానోపన్యాసమైన పిదప శ్రీయుత గుడివాడ సుబ్బయ్య గారివలన అధ్యక్షుని ఎన్నిక జరుపబడెను. పిమ్మట అధ్యక్షునికి శ్రీ దాసరి వెంకటేశ్వర దాసు (చిన్నగాపవరపు) గారిచేతను శ్రీ పంతం కాశీ విశ్వనాథ [illegible] ప్రసాదరావు (శ్రీకాకుళం) గారిచేతను స్వాగతము పొసగబడి ఎద్దు అధ్యక్షుని ప్రారంభోపన్యాసానంతరము సభ నలంకరించిన ప్రముఖులలో శ్రీయుత మోతే నారాయణరావు జమీందారు గారు, శ్రీయుత గాంధీ తొలి దినమున నిచ్చిన తన ఉపన్యాసములో ఈ సాంఘికాభివృద్ధికై అన్ని సంఘములవారి సానుభూతి కలదనియు యిట్టి సంఘము భారత దేశములో నుండుట భారత దేశమునకు అవమాన కరమనియు సాంఘికాభివృద్ధికై వాద ప్రతివాదముల నొనర్చుట మిగుల విచార కరమనియు, నవ నాగరికతయందు మిన్నలని చెప్పుకొనుచున్న పాశ్చాత్య దేశములో తేరని ఘెప్పుకొన్నదు లైనను అతని పై పశుప్రవృత్తి సాగకుండుటచే మన దేశము కలదనియున్ను లైవిధ్యమై సడవలసిన యావసరము లేదనియు యితర దేశములకును మన దేశమునకును గల భేదము ఆ దేశములలో యిచ్చినను, మన దేశములో యొక నాచారముగాను, నిరోధముగాను, నుండుట మిగుల సంతాపకరమనియు, స్వసంతానము వలననే గాక పెంపుడు వలన ఈ జాతియందు వరుసపు వృత్తి వృద్ధియగుచున్నదనియు, యిట్టి పశుప్రవృత్తి యందు ప్రవేశించిన వారును యితర జాతులవారులోను ననేకులు కలరనియు ఈయొక్క జాతియందు మొగల బహిరంగ వ్యభిచార నిర్మూల ప్రయత్నమే గాక అన్ని జాతులవారి వ్యభిచారము కూడ మాన్పింప సమకట్టుటయే సమంజసమనియు ప్రస్తుత మతబోధకులగు పరిశీలన పూర్వము హిందూ మత సాంప్రదాయముల ప్రబోధనమునకే యిట్టి దేవదాసీ సంఘములు ఏర్పరచి యుండిరనియు, ఈ సంఘ సంస్కరణము నిరాటంకముగ పలువురు కృషి సల్పుట మిగుల ప్రశంసనీయమనియు, ఈ సానిమేళములను బహిష్కరించి వివాహాది శుభకార్యములందు ఆనందమును పొందగలరు మిగుల మంగళ ప్రదమనియు, స్వసాంఘిక సోదరులు ప్రభుత్వ సహాయమును నిర్బంధ శాసనములతో ఆశ్రయించి శాసనము గావించు కొని మరింత ప్రోత్సాహముతో నిర్వర్తించుటయే ముఖ్య కర్తవ్యమనియు, ఇటీవల మద్రాసులో జరిగిన విరోధ సభవారి యుద్దేశ్యములు నింద్యములనియు యితర సంఘములవారి సహాయము ముఖ్యావసరమనియు, యుపోద్ఘాతించిరి.

సభకు రాజాలకు సాంఘికాభివృద్ధి మిగుల యవసరమనియు, ఇట్టి సంస్కరణచే దేశ కళంకము తొలగించుటకు దానమని సంఘ సంస్కరణకై సాను భూతిని జూపుమని పలువురు దేశ నాయకులచే బంపబడిన సందేశములను సభవారికి శ్రీయుత చదలవాడ గోపీనాథరావు గారు అందరి ఆశీర్వాదములతో ప్రేక్షకుల కులందరకు అర్పింపగ నివేదించిరి. పిదప కార్యదర్శి గారి నివేదికను చదివి ఎడి సభా తీర్మానములను చర్చింపబడెను.

మరుసటి దినమున [illegible] ఆదివారము సాయంత్రము [illegible] తీర్మానములు బహు విపులముగ అధ్యక్షులవారి కార్యనిర్వహణ చేతను యోగ్యతను వాద ప్రతివాదముల వలన పలువురు తృప్తికరముగ తీర్మానములను చర్చింపబడి సాపాదింపబడెను.

సర్వేశ్వరుని కృపవలన ఈ తీర్మానములను అను [illegible] కృతార్థులగుదురు ఈశ్వరుని ప్రార్థించెదను

నిరుద్యోగ మహాజన సభ

డా॥ వరదరాజులు నాయుడుగారి

అధ్యక్షోపన్యాసము

౩౧-౧౨-౩౭ తేది సాయంకాలము ౪ గంటలకు కాంగ్రెసు నగరమందు నిరుద్యోగుల సమావేశము డా॥ వరదరాజులు నాయుడుగారి యధ్యక్షత క్రింద జరిగినది.

అధ్యక్షోపన్యాసము

తరువాత డా॥ వరదరాజులు నాయుడుగారు తమ యధ్యక్షోపన్యాసమును చదివిరి.

„భారతదేశమునందీ సమస్య అనాదినుండియు కలదు. దీనిని తగ్గించుటకై అనేక విధముల లాలోచింపబడెను. కాని అవి యన్నియు నిష్ఫలము లాయెను. ప్రస్తుతమున్న అశాంతమువల్లను, ప్రజలకోరిక లభివృద్ధియగుట చేతను ఈ సమస్య పూర్వముకంటె బహు క్లిష్టదశకు వచ్చినది. వ్యవసాయదారులు, విద్యాధికులు, కర్మాగారపు కూలీలు అని మూడువిధములుగ ఈ సమస్యను భాగింపవచ్చును.

వ్యవసాయము వ్యవసాయదారులు

వ్యవసాయదారులు చాల క్లిష్టస్థితియందున్నారు. సంవత్సరమునందు కొన్ని నెలలు పనిలేక యున్నారు. వారు చేసినపనికి పంటలో కొంతభాగము భూస్వాము లిచ్చుచున్నారు. వారి భుక్తికి యేమియు సరిపోవుట లేదు. వారల దుస్థితిని బాపుటకై మరి కొంత భూమిని సేద్యము చేయుటకై వారల కియ్యవలెను. వ్యవసాయమునకు తగినంత నీరును ప్రభుత్వమువారు సప్లయి చేయవలెను. రష్యా దేశమందువలె గవర్నమెంటువారే స్వయముగ నిర్వహించెడి స్వంత కమతపుభూములు కొన్నయెడల నిరుద్యోగుల దుస్థితి కొంతవరకు తగ్గగలదు. ఒకచోటనుండి మరియొక స్థానాంతరమునకు భూములకు రైతులు కదలినట్లు చూడవలెను. సేద్యము చేయువారల కిచ్చు జీతముల హెచ్చింపవలెను. విశ్రాంతి సమయములయందు విద్య నేర్పుకొనుటకై అవకాశము లేర్పరచవలెను. నూతన పరిశ్రమల నేర్పరచియు రోడ్లు వేయించుట, నూతుల చెరువులు మొదలైనవి త్రవ్వించు పనులయందు వారల నుంచవలెను. వీరల అభివృద్ధికై ప్రభుత్వమువారు ముందంజవేసి వారలకు అన్ని విధముల తోడ్పడి వారిచే తయారు చేయబడు వస్తువులను అమ్మడు బోవునట్లు చేయవలెను.

కూలీలు

విశ్వ మహాసంగ్రామానంతరము కలిగిన పరిస్థితుల వల్ల కర్మాగారములందున్న కూలీలు అనేకమంది పనిలేక యుండుచున్నారు. ప్రకృతి శాస్త్ర పరిశోధనలవల్ల నూతన యంత్రములు కనిపెట్టబడినవి. యంత్ర సహాయముచే అధికముగ వస్తువులు తయారు కాబడుటచే ఇందువలన వలయు వంతమంది కూలీలు అవసరము లేకపోవుచున్నది. ప్రభుత్వమువారీసంగతిని సుకరించి అనవసరపు కూలీల నెందరినో మానిపించి ఇంకొకమార్గము చూపవలసినది. విదేశ వస్తువులను ఈ దేశమునకు రానీయకుండ ప్రజలచే తయారుచేయబడిన వస్తువులనే దేశమందు వ్యాపించునట్లు చేసిన వీరలకు పని కలుగగలదు. ఇప్పుడైనను నిరుద్యోగులకు నిరుద్యోగ జీతనములను, వృద్ధులకు పెన్షనులను ఇచ్చి పోషింపవలెను.

విద్వన్మండలి నిరుద్యోగము

విద్యాధికులకు పనిలేక నిరుద్యోగులై యుండుట భారత దేశమునందే అధికముగనున్నది. ఇందుకుగల విద్యా విధానము చాల అసంతృప్తికరముగ నున్నది. విద్యార్థులను బానిసలుగను ప్రభుత్వ ఉద్యోగమునకు తగినట్లును చేయుచున్నది. ఈ విద్యా విధానము విద్యార్థులకు ఆత్మ గౌరవము నిలుపబెట్టుకొన గలవారుగను స్వతస్సిద్ధముగ నాలోచించు వారుగను, సంగతులను విశాల దృష్టితో పరికించువారుగను ధైర్యశాలురుగను జేయుటలేదు. విద్యార్థులకు ప్రభుత్వ నుద్యోగముకే గౌరవమని ఇతరదేపనిని జేయుటయును మానివేయుచున్నారు. సూక్ష్మశ్రేయంపుతు, కళాశాల లయందును తయారు కాబడుట అసంఖ్యాకులగు విద్యార్థులకు ప్రభుత్వమందు నౌకరీలు దొరకవాయెను. అన్యదేశస్థులు పరిపాలించుటచేత పరిపాలనయందు ప్రవేశింపజాలరైరి. సైన్యమందు భారతీయులకు తావులేదు. ఇట్టి దారులన్నియు భారతీయుల చేతులలోనే యుండిన విద్యాధికులయందిట్టి అసంతృప్తి కలుగకుండెడిది.

ప్రభుత్వ బాధ్యత

ఇట్టి పరిస్థితులయందు ప్రభుత్వమువారు తాము పరిపాలించు దేశమందున్న ప్రజలందరు తృప్తికరముగాను సంతోషముగాను ఉండునట్లు చేయుట తమ విధియైనది. వాయువిధానములను, రయిల్వే యంత్రములను నెలకొల్పినంత మాత్రముతోనే ప్రభుత్వమువారు సంతసింపరాదు. మనుష్యుడు తిండికొరకు తన జీవితమును గోలుపోయినయెడల తాను జన్మించిన ప్రయోజనమేమి? కనుక ఈ విషయమై ప్రభుత్వమువారు తగు జాగ్రత్త తీసికొనవలెను. అట్లు తీసికొనుటకై ప్రజానాయకులు సదా కృషిసలుపవలెను. అట్లు చేయునియెడల ప్రజానాయకు లనిపించు కొనజాలరు. భారత దేశమందు స్వభావ సిద్ధముగు పరు లనేకములవు. అవన్నియు ప్రజల ఉపయోగార్థముగ నుండునట్లు జేయుటకై అన్ని విధముల ప్రయత్నములు సలుపవలెను. ఒక్క వ్యవసాయ రస్సీమునే వ్యవసాయదారుల పుపయోగముగనట్లు చేయబడినయెడల ఈ నిరుద్యోగ సమస్య చాలవరకు పూర్తి కాగలదు."

వివిధ విషయములు

రహస్యసంధి

ఇటలీ యూగోస్లావ్ సంధి పత్రమందలి రహస్య నిబంధనల ప్రకారము యిటలీవారు, జెకోస్లోవేకియా యుద్ధము తటస్థించిన, అల్బేనియా, సాలోనికాలను తను యీ దినము క్రిందికి చేర్చుకొన వచ్చునని నిశ్చయింపబడినది.

వితంతువుతో వివాహము

జపాను చక్రవర్తి తమ్ముడగు షిచి ప్రో రాజకుమారుడు జపాను మంత్రికుని కూతురగు నిపోతో వివాహము జరుపుకొనెను. వితంతువుతో పెండ్లిజరుపుట రాజకుటుంబమునకు విరుద్ధమగుటంచేసి అపెను. ఒక పెద్ద కుటుంబమువారు దత్తతగా స్వీకరించుటకు నిశ్చయింపబడినది, త్వరలో వివాహము కానున్నది.

నిషేధము

„ఆర్యపుష్పాంజలి" యను హిందీ గ్రంథము ఢిల్లీ గవర్నమెంటువారు హిందూ మహమ్మదీయులలో భేదములు పురికొల్పునని నిషేధించిరి.

భాయి పరమానందుజీ

పండిత మదనమోహన మాలవ్య గారు జాతీయ మహాసభయందును హిందూ మహాసభయందు ముఖ్యత తీర్మానము హిందూ మహాసభ వారి సమ్మతి లేకనే హిందువుల పక్షమునుండి యామోదించిన సంగతిని తెలియగోరుటకు భాయి పరమానంద గారు వ్రాసియున్నారు.

సృష్టి చిత్రము

సాలస్యారు పురమునందలి ఒక దేవాలయమందు ౩ కాళ్ళు, ౨ తలలు ౨ తోకలతో పుట్టిన ఆవుదూడ నిముషములలో మరణించినది.

సత్యాగ్రహము

బొంబాయి ప్రాంతమందలి మహార్ గ్రామములలో నిమ్నజాతీయులకు బావులనుండి నీరు తెచ్చుకొనవీలుండకుండ ౩౦౦౦ నిమ్నజాతీయులు సత్యాగ్రహవ్రత మవలంబించి కోర్టుతీర్పుకొరకై నిరీక్షించున్నారు.

ప్రణాళిక తయారైనది

భారతీయ పరిపాలనా ప్రణాళిక సైమను కమీషనువారు తయారు చేసినటుల లండనునగరములో వదంతిగలదు. రాష్ట్రీయ పరిపాలనాధికారము సంపూర్ణముగా భారతీయుల హస్తగతమై యుండునట.

కాంగ్రెసు వైసరాయి

సైమను కమీషను కార్యము ముగిసిన పిమ్మట సైమనుగారికే వారు బిరుదమొసంగి వారిని రాజప్రతినిధిగా నొనర్చెదరట. అప్పుడు వారు తమ ప్రణాళికను కార్యరూపమొసగుదురట. భారతదేశమున బహిష్కార ఉద్యమము చల్లారుటకై సన్నాహ మొనర్చగానున్నదని పార్లమెంటు విశేషులు లండను నుండి తెలుపుచున్నారు.

రాజాజయ పృథ్వీబహాదూర్

నేపాల మహారాజుగారి యల్లుడు రాజాజయపృథ్వీబహాదూర్ సింగుగారు కలకత్తా యందుగడపక పోయి మొన్న బొంబాయిలో అగపడిరని తెలిసెను.

ఆంధ్ర యువతీ కళాశాల

డిశంబరు ౧౫వ తేది నాడు అనంతపురములో జరిగిన మహిళా శారద సమాజసభలో ఆంధ్ర విశ్వవిద్యాలయమువారు ఆంధ్ర యువతీమణుల కొరకు కళాశాలను స్థాపించవలయునని తీర్మానము చేయబడెను.

కాంగ్రెసాదాయ వ్యయము

మద్రాసు కాంగ్రెసునకు వసూలు కాబడిన మొత్తము రూ ౨,౦౪౦౦౦ ఈ మొత్తములో రూ ౪౪౦౦౦ ప్రేక్షకుల విరాళముల మూలమున వసూలాయెను ఖర్చు మొత్తము ౧,౫౦౦౦౦, నిలువ మొత్తము సుమారు రూ ౨౪౦౦౦.

స్త్రీల ఆక్షేపణ

ఇంగ్లీషు ప్రధానామాత్యుడు బిరుదములను, పేరుగౌరవములను స్త్రీలకు తోటివారువలె పురుషులకే అన్యాయముగ ఇచ్చివేయుచున్నాడని అందుకు స్త్రీలు ఆక్షేపించుచున్నారు.

రాబోవు శనివారము, సంక్రాంతి పండుగ యగుటచే పత్రిక వెలువడదు.

గో. ప. సం.

గోలకొండ పత్రిక

ప్రథమ సంవత్సర పుష్య బ॥ ౮

బుధవారము

నిరుద్యోగ సమస్య

నిరుద్యోగసమస్య నేడు ప్రపంచమంతటను అల్లుకొని యున్నది. కాని పాశ్చాత్య ఖండములను, యీ సమస్య యంత్రముల సాధనము వలన కలిగినది. మొన్నటి మహాసంగ్రామము దేశీయ ఆర్థిక విధానములను తలక్రిందు చేసినది. విత్తోత్పత్తి విషయమునందేమి, వర్తక విధానములలోనేమి, అంతర్జాతి వాణిజ్యముననేమి, అల్లకల్లోలము కలిగించినది. యుద్ధమున వ్యాపారములు సంపాదించినవారున్నారు. నేటికిని యుద్ధములో నుండి తేరుకొనలేక కష్టపడుచున్నారు. ఇటువంటి బుద్ధి తెచ్చుకొనక, ఇతరులతో కలిసి వ్యాపారముల వింతను యుద్ధపరికరముల నిర్మాణమునకై ఒకరిని మించి ఒకరు పోటీ పడుచున్నారు. ఇట్లు సంపద వినాశమగుచున్నను, వృథావ్యయములను చాల్పకయుండుటచే యీ దేశములలో నిరుద్యోగ సమస్య ప్రబలుటలో వింతలేదు.

కాని భారతదేశమిట్టి మహాయుద్ధము చేయకనే నిరుద్యోగ సమస్యచే కలతపడుచున్నది. సుమారు ౩౦ లక్షల ప్రజలొక్క పూట భోజనముతో కాలము గడుపుచున్నారు. మన దేశమున నగటున ఒక మనిషికి నాలుగు అణాలు మాత్రమే ఆదాయము. దేశ దారిద్ర్యమెక్కువగుచున్నది. సంఘములు లెక్కలు చిక్కక పోయినను నిరుద్యోగుల సంఖ్యయును దారిద్ర్యవృద్ధి కనుకూలముగనే యుండును.

ప్రకృతి సంపద పరిపూర్ణముగ నున్నది. భూవసతి అడవులగుంపు జలప్రవాహములు విపులముగ నున్నవి. ధాన్యపు పంటలు ఏర్పడుచున్నవి. ఇట్లు నిర్మాణ పద్ధతులలో నవరణాలనవసరము.

దేశమున కీడువచ్చునది లేదు. గోధుమలు పత్తి తేయాకు పంటలలో ఇండియా దేశము కనడా ఆస్ట్రేలియా దేశములకు దీసిపోదు. జనపనారపంట మన దేశపుగుత్త. ఇంత సంపద యుండియు మన దేశపు కృషీవలులు సగము తిండితోడను కూలివారు ఉపవాసములతోను విద్యావంతులు నిరుద్యోగము వలననుకుందుచున్నారు. దీనికి కారణమేమి.

ఈ పరిస్థితులకు ముఖ్య కారణములు మూడు ౧. ప్రభుత్వపు పద్ధతి ౨. ఆర్థిక విధానము ౩. విద్యావిధానము దేశాభివృద్ధి పట్ల ప్రభుత్వమువారి ఉపేక్ష ఆర్థికవిధానము యొక్క లోపము విద్యా విధానముయొక్క నిరుపయోగము కలసి దారిద్ర్యమును సృష్టి చేయుచున్నవి.

ఆర్థికాభివృద్ధి విషయమున, ప్రభుత్వము వారు పరదేశీయులగుటచే, వారి పద్ధతులు దేశక్షేమమునకు వ్యతిరేకముగనో లేక నిర్లక్ష్యముగనో జరుగుచున్నవి. వారు మన దేశీయ పరిశ్రమలను పట్టుకొనుటతో నాశనము చేసిరి, లేదా తగు ప్రోత్సాహమొసగక, క్రమేణ చంపివేసిరి. పారిశ్రామిక కమిటీవారి రిపోర్టులో మదనమోహన మాలవ్యాగారు ప్రకటించిన విషయములనుబట్టి బ్రిటిషువారు స్వార్థపరులై, స్వప్రయోజనసంకల్పముతో మన వస్త్రపరిశ్రమను నాశనము చేసిరో తెలియగలదు. ఎట్టి సహాయము చేయక, మనసొంత పరిశ్రమను క్షీణదశకు దెచ్చిరి, ఇటులనే నూతనముగ స్థాపించుట పరిశ్రమలకు తగు ప్రోత్సాహమును, రక్షణను నొసగక, భారత పరిశ్రమలను అణగద్రొక్కిరి. దేశదారిద్ర్యమునకిదియే ప్రబల కారణము.

మనఆర్థిక విధానముకూడ, స్వతంత్రమైనదిగలేదు. మన వర్తకము, దేశీయ ఆర్థికాభివృద్ధి మార్గము నవలంబించుటలేదు. మరుకొన్నిచోట్ల ధనము లేకయు, కొన్నిచోట్ల కేవలము పూర్వాచారముల యందుగల పట్టుదలచేతను క్రొత్త పద్ధతుల నవలంబించరు. క్రొత్త పరికరములు, క్రొత్త యెరువులు, నూతనావంగడములు, పద్ధతులు వీరంగీకరించరు. సహకారోద్యమ సూత్రముల పరిగ్రహించి, పంట, అమ్మకము, అప్పులు విషయమున సంఘముల సేవ్యమును సృష్టించుటకు. ఇంతియేకాక యంత్రస్వాములు కూలివాండ్ర క్షేమమునొసగు తగు శ్రద్ధ వహించక పోవుటచే వైరములు, సమ్మెలు.

విద్యావిధానము మిక్కిలి హీనస్థితి యందున్నది నేటి విద్యయుక్తమైన విజ్ఞానమునుగాని, సరియగు జీవనోపాధినిగాని గల్పించుటలేదు. ఎంతయో ధనము వెచ్చించి డిగ్రీపొందినవారికి, ప్రతిఫలము నిరుద్యోగము. ప్రభుత్వ కచేరీలలో అవకాశము లేనిచో వీరికి వేరు భుక్తిమార్గము లేదు. వీరుండియు, ప్రభుత్వమువారు తగు అవకాశము లొసగుటలేదు. సైన్యమునందుద్యోగములకు భారతీయులు తగరని వీరిని తీసికొనుటలేదు. గత మహాసంగ్రామమందు సుమారు ౧౨ లక్షల భారతీయులు సైనికులుగను పరిచారకులుగను పనిచేసిరి, మహాసంగ్రామ సమయమున పనికివచ్చిన భారతీయులు స్వదేశరక్షణమునకేల పనికిరారో తెలియకున్నది. ఇటులనే ప్రతిశాఖలోని ఉన్నతోద్యోగముల నన్నిటిని బ్రిటిషు వారికే యొసగుచున్నారు.

కాన భారతదేశ దారిద్ర్య, నిరుద్యోగ సమస్యలను పరిష్కరింపవలెనన్న పైని తెల్పినకారణములను సవరింపవలెను. ఈ విషయమున ప్రథమమున ప్రభుత్వము వారు తమ భావవైఖరిని, దృష్టిపథమును మార్చుకొని, ఆర్థిక పద్ధతులందును, నాణెవిధానమందును, దేశమునకనుకూలముగ, దేశీయుల సహకారములను వడసి, ప్రాచీనపరిశ్రమలకు సాయము జేసియు, నూతన పరిశ్రమలను స్థాపించియు, భారతీయులను స్థాపించుటకు వానికి ప్రోత్సాహము, రక్షణ నొసగియు, దేశమునకు సత్వరసమృద్ధి సమకూర్పవలెను. రయితులలో ప్రచారము గలుగుటకై వ్యవసాయ శాఖవారు గ్రామవాసులతో సన్నిహిత సంబంధ మేర్పఱుపవలెను. దీనితోడు విద్యావిధానములో నొక పరివర్తనము జరుగవలెను. నేటివిద్య కృషీవలుల బిడ్డలను సేద్యమునుండి విముఖులుగ జేయుచున్నది. అట్లుగాక ఏ పరిశ్రమలో పెరిగిన వారికి పరిశ్రమలో నిపుణత నొసగు విద్యాసంస్థలు, విద్యా విధానము కావలెను. ఈ విషయమున ప్రభుత్వమువారు, ప్రజలు ఏకీభవించి పాటుపడుదురు గాక!

స్త్రీ స్వాతంత్ర్యము

ఎ. వెంకటరమణయ్యగారు

ఈ ప్రభవ పుష్యశుద్ధ పౌర్ణమి శనివారము రోజున ప్రకటింపబడిన గోలకొండ పత్రికలో పైశీర్షిక క్రింద శ్రీయుత పెకశింగు వెంకటనారాయణగారు వ్రాసిన వ్యాసమును మిక్కిలి శ్రద్ధతోను సంతోషముతోను పఠించితిని. భారత రమణీమణుల ఔన్నత్యమును, భారత ఋషిపుంగవులచే విధింపబడిన సాంఘిక నియమములను అనుభవశాలులయిన పాశ్చాత్యులు వేనోళ్ల శ్లాఘించి యున్నారు. అట్టి మహావాక్యములను సేకరించి యీక్రింద పొందుపఱచు చున్నాను.

1. „నాయభిప్రాయము బట్టి హిందూ భరత ఖండమున దలి వివాహములు సుఖదాయకములే” ——— ఫ్లోరా అన్ స్టీల్.

2. „ఇండియాలోని స్త్రీలు మన స్త్రీలకంటె అనేకరెట్లు సుఖమనుభవించెదరు” ——— స్టీల్.

3. „స్త్రీలకొరకు హిందూ ఋషులుచేసిన విధ్యుక్తములు మిక్కిలి సుఖదాయకములు” ——— అన్ స్టీల్

4. „ఏవిధమునను స్త్రీకి స్వాతంత్ర్యము కూడదు” ——— మహాత్ములగు —(మనుస్మృతి.)

5. „పాతివ్రత్యములో బంగారము నపోలును సుమా” ——— ప్లేటో.

6. „లజ్జ, వినయత, స్త్రీలకు భూషణమే గాక రక్షణయని ఎన్నబడును” ——— ఆడిసన్.

7. „స్త్రీకి తగిన నివాసస్థలము గృహమే గాని వేరుకాదు” ——— లిటిల్టన్.

8. „స్త్రీయును పుష్పము నీడనుండే సుగంధమును వెదజల్లును” ——— లమన్నాయిస్.

9. „స్త్రీ ఒకని సౌఖ్యముకొరకు సృజింపబడినది గాని, ఇతరులుమెచ్చి అనుభవించుటకు కాదు” ——— ఎలెగ్జాండర్ ఫరక్.

10. „స్త్రీ దర్పణమును బోలియున్నది. దానిపై ఊపిరి విడిచినప్పుడెల్ల దానికాంతి తగ్గుచుండును.” ——— సర్వాంటిస్.

11. „సంఘము యొక్క క్షేమము గృహిణి ఆధారమై యున్నది” ——— ఇమర్సన్.

12 „లజ్జలేని స్త్రీ స్త్రీ కానేరదు” ——— సన్యా

13 „సౌశీల్యము, మరియు పతివ్రతాగుణము, ఇవి ఒకసారి తొలగగలవు. ఎది ఒకసారి పోగలదు” ——— ఓవిడ్.

14 „శ్రీమద్రామాయణమును చదువగా సీతాదేవి యొక్క పతిభక్తి, పాతివ్రత్యములును జ్ఞాపకమునకు వచ్చును. హిందువులలో నారీమణులు ఇంతమహానియులాయని ఆశ్చర్యముగ నున్నది. ఇట్టి పతివ్రతలు లేనిచో హిందూ దేశములోని పురుషులు ఎన్నడో నశించి యుందురు” ——— సర్ ఆండ్రూ నెస్బెట్.

15 „స్త్రీ గృహమునందు సంచరించ వలెనేకదా. అయితే మన (ఇంగ్లాండు) దేశమున స్త్రీలు విద్యనేర్చి కొని ఉద్యోగమునకు పురుషులతో పోటీచేసి బ్రతుకు చున్నారు. ఇది ప్రకృతికి వ్యతిరేకముగా నున్నది” ——— రేడీమా వైస్ట్రా.

16 „ఆధునిక స్త్రీవిద్య స్త్రీలకు ధనమిచ్చును గాని గుణము నేర్పదు” ——— జెస్టర్ లింగ్

17. „ఇప్పటి స్త్రీవిద్య కుటుంబ సౌఖ్యమునకు బహునష్టము” ——— జాన్ క్రాంటన్, ——— హో నామర్.

18 „విద్యనేర్చిన స్త్రీ కుటుంబ నష్టములకు పాశ్చాత్యదేశములో కారణమైనది” ——— పాల్స్.

19 స్త్రీ పురుషులలో ఎవరు హెచ్చు ఎవరు తక్కువ అను విషయము కొరకు ఇప్పుడు మనము ఆలోచించ వలసినది. స్త్రీ హెచ్చే స్త్రీ తక్కువే. పురుషుడు హెచ్చే, పురుషుడు తక్కువే ఇరువురు ఒకరివలో పూర్తిభవించును. లేనియెడల కొరతయే వారి ఐకమత్యమునందు బలముగలదు. వారు ఒకరితో నొకరు పోటీ జేసిన ఇరువురు నశింతురు. స్త్రీకి అర్ధాంగి యని పేరు తగియున్నది మిగిలిన సగము పురుషుడు. పురుషుడు తన పనిని జేయవలెను. స్త్రీ తన పనిని జేయవలెను. స్త్రీ తనపని జేయుటకు తగినస్థలము గృహము సుమా.” ——— సర్ జాన్ కీప్టన్ బ్రౌన్

20. „స్త్రీలు అబలలుగాన విశ్వ విద్యాలయ విద్యకువలసిన దేహదార్ఢ్యము లేనివారు” ——— జేన్ ఎలిమెంటు,

21. „ప్రత్యేకముగ శిక్షనొందిన స్త్రీయొక్క బుద్ధి బాలుని బుద్ధికంటె అధికముగ లయమునిచ్చుటకు వీలుగలదు గాని, అట్టి స్త్రీకుటుంబ కార్యములు, ప్రసవము, శిశుపోషణము మొదలయిన గృహకృత్యములకు తగదు. అట్టి స్త్రీలు ఏ సంఘమునందు ప్రబలుదురో ఆ సంఘము అతి శీఘ్ర కాలములో నశించును,” ——— హెర్బర్ట్ స్పెన్సర్.

22. „స్త్రీలు కొద్దిగాను, జాగ్రత్తగాను, చెడ్డ పోవానెరుంగని రీతిని” ——— షేక్స్పియర్.

23. „ఈ (ఇంగ్లాండు) దేశమునందు ఒక కాలము ఇంగ్లాండు స్త్రీలకు జ్ఞానదీపని. నాటి కళాశాలలో జడివి మోక్షతాపత్రికల బొందిన విద్యాంసులు. నాడు అనస్టా రయిక్ స్టేషనులో జాగుచేసి రాకకు నిరీక్షించుచుండిరి. యుద్ధానపాపు భయంకర వినోదము. అయినను సత్యమువారిగను. అనేకులు స్త్రీకుచి, సులోచనములను ధరించి, తన ప్రదేశమునకై పోరనుగ నుండిరి ఇట్టివారా ప్రసూతికి తగినవారు? ఇట్టి వారా తల్లులు కాబోవువారు? ఇట్టివారా రాబోవు పురుషాంకులయునగ వారలను! విద్యవలన స్త్రీలు యీ రీతిగ ఘోరాకారములనునట్టియున్న నట్టివిద్య లేకుండుటయే మేలు” ——— సర్ జాన్ క్రిప్టన్ బ్రౌన్.

24 „పురుషుడు స్త్రీని ప్రేమించుటకు ఆమె తెలివి తేటలు ముఖ్య కారణము కావు. ఆమె సౌంద ర్యము, ఆమె యౌవనము, ఆమె ఉల్లాసము, ఆమె సుగుణములు కారణము. తెలివి తేటలు పురుషుని ప్రేమ హెచ్చుటకు సహాయము పడనేర్చును” ——— గొయిటీ.

నాయనలార మహాజనులార! ఆశ్చర్యముగా వుండ చదివి గమనించితిరి, అన్యదేశములు కల స్త్రీలను, వారికి జ్ఞానమునకు బుద్ధి యిచ్చు ప్రేమించువారలకు. అన్యుల నియమములతోడి శ్లాఘనీయములో మా చితిరా! లోకానుభవముగల పాశ్చాత్యులు పండితులు స్త్రీ పురుషుల అభిప్రాయములను గ్రహించితిరా! ఋషి పుంగవుల వంశమునందు పుట్టి, ఋషిపుంగవులచే నిర్ణ యింపబడిన ఆచార నియమములు శ్రేష్ఠతమమైనవని విదేశీయ విద్వాంసులు ఘోషించుటయైనను వినరా! వారి మాటలనైన నమ్మరా! నిజమైన స్త్రీవిద్య ఏది? పూర్వకాలమున భారత నారీమణులగు సీతాదేవి, దమయంతి, సావిత్రి, అనసూయ, అరుంధతి నేర్చిన విద్యయెట్టిది? దాని విధానమెట్టిది? స్త్రీవిద్యయొక్కమితి, విధానము మీరెఱిగితిరా? పాశ్చాత్య స్త్రీల ననుకరించుట మన నారీమణులకు తగునని చెప్పగలరు అనుకరించ బుద్ధిగ నమ్మగలరా? భరత ఖండమందలి నారీరత్నము లలో మాప లావణ్యమును గణగణించుచుండు, కుటుంబ సౌఖ్యములను చెడగొట్టునట్టి విద్యను స్వాతంత్ర్యమును గదా ఇప్పుడు మీరుకోరి ఆలోచించుచున్నది? దీని నెఱుగుటకు పాశ్చాత్యుల సహాయము కోలకుయున్నది. కాబోలు! ఇప్పటికైనను ఋషి పుంగవుల వాక్యములను గర్వించి భగవత్ప్రసాదమైన స్వంత తెలివి తేటల నుపయోగపఱచి మన హిందూసంఘమును కాపాడుటకు ప్రయత్నింపుడు. ఆ పరమేశ్వరుడు మీకు పవిత్రమైన దివ్యబుద్ధిని కొనసాగించుగాక! లోకాస్సమస్తా స్సుఖినో భవంతు!! అదేవిధమున పుణ్య భరత ఖండమును చిరకాలము పవిత్రముగ నుండునట్లు రక్షించుగాక!!!

నలగొండ

(స్వకీయ విలేఖరి)

మోటారు ప్రమాదము

పట్టినగిరి, గోపరాయపల్లి మధ్యన నొక సాయిబు కల్లు పాము పశువుల మేపు చుండ నొక మోటారు అతి వేగముగ రోడ్డుపై వెళ్లుచుండెను. మోటారు భయంకర రొదను విని గొల్లవాండు మోటారుపై పడ వచ్చుచూ కొని వచ్చెను. ప్రమాద వశమున బాలుడు మోటారు కింద బడగా రొండవాని యొక్క కాలుని విరిగిపోయినది. గాయములు అతిబలమునుగా నిగలనట్లున్నవి. ప్రస్తుతము నల్లగొండ ఆసుపత్రిలో చికిత్స పొందుచున్నాడు.

కాలిన్సుదొరగారి యోగక్షేమము

౧వ ఇస్ఫందారునాడు సి. ఏ కాలిన్సు దొరగారు (సి. బి ఇ; ఐ. సి. ఎస్) నిజాము ప్రభుత్వపు పర్రకామిక (వ్యవసాయ శాఖల నాయకులు) నల్లగొండకు వచ్చిరి. వారికి ఘనమైన స్వాగత మివ్వబడెను. వారిరాక యోగము సంబంధించి జిల్లా కలెక్టరు గారు వ్యవసాయవస్తు ప్రదర్శనము నొనరించి యుండిరి. అందు వివిధములగు వ్యవసాయపు పనిముట్లు, చేతిపనులు చూపబడెను. కాలిన్సుదొరగారు వీటిని వీక్షించి తమ సంతోషమును వెలిబుచ్చిరి.

ఈజిల్లా రైతుముఖులు, తదితర సమావేశాలుల వైపున నొక విజ్ఞప్తిని సమర్పింపబడెను. అందు, నల్లగొండయందు వ్యవసాయ శాఖకాళ స్థాపింపబడవలెయునని యు, అదేస్థలమున్నట్లు ఒక్క స్థానము కూడ కొనబడునని యు విన్నవించిరి. కాలిన్సు దొరగారు, అదేయులోని సంస్థ ఇంపార్టనిముగా కొనసాగి, నల్లగొండ కూడ అటువంటి తప్పక పొందగలదని యు, కొంతకాలము గతించునప్పటికి ఉపేక్షించ వలసియునని యు సమాధానము చెప్పిరి.

పోలీసువారి యొక్కయు, బ్యాండు వారి యొక్కయు ఖేలనా వినోదముల ఆలకించి సంతస మొందిరి.

౭వ ఇస్ఫందారునాడు ఆయన హైదరాబాదు వెళ్లిరి

౩వ ఇస్ఫందారు సాయంత్రము, నవాబు జుల్ఫిదర్ జంగు బహద్దరుగారు, గులాం యజ్దానిగారు పర్యటనార్థము విచ్చేసియున్నారు.

మద్రాసు కాంగ్రెసు విశేషములు

ఇంతవరకు ఈ కాంగ్రెసులోని ప్రేక్షకుల సంఖ్య యీ ౪౦ సంవత్సరములనుండి జరిగిన కాంగ్రెసులకన్న హెచ్చని చెప్పవచ్చును. ఈ సంవత్సరము కాంగ్రెసుకు జనులు తలచినదానికన్న జయప్రదముగా జరిగినదని చెప్పవచ్చును. హిందూ మహమ్మదుల పరస్పర భావములవలననేమి, మహాత్మ గాంధిగారు మొదలగు నాయకులనుని చెప్పుట చేతనేమి, లజపతిరాయి, బిపిన్ చంద్రపాల్, శ్రీనివాసయ్యంగారు ప్రసిద్ధులనేకులు రాకుండుటచేతనేమి ముస్లింలీగు నొక పట్టణమందు, మితవాదులు వేరు పట్టణమందు తమ సభలు గావించుట చేతనేమి, దేశములో నిప్పుడిపూర్తిగా నావరించి పోయియుండెను. ఇట్టి సమయముకై ప్రభుత్వమువారికి మంచి తరుణములు. ,,భారతదేశములో హిందూ మహమ్మదులు ఘోరముగా పోరాడుచుండ నిక మనమేమి చేసినను ప్రతిఘటన చాల తక్కువగా నుండును'' అని ప్రభుత్వము వారాలోచించి యుందురు. కావున అందరు తెల్లవారే కలిగిన యొక రాయల్ కమిషన్, అందులో నెవ్వరును హిందూ స్థానముయొక్క ముఖ్య మెంబరు నెలుకనివారుండునట్టి రాయల్ కమిషన్, మన యోగ్యతా యోగ్యతల నిర్ణయించుటకు బ్రిటిషు ప్రభుత్వమువారిచే నిర్ణయింపబడెను.

ఇది బ్రిటిషు వారికెట్లు తమ యోజితమని తోచెనో మనమును పట్టి తోచెను. మనకు దిలిపి వచ్చుటకిదియే సాధన భూతమయ్యెను. కాంగ్రెసుయొక్క చిత్త వృత్తి యంతయు దీనిమట్టె నావరించి యుండెను. ,,ఇట్టి కమిషనును మనపై విసరుట బ్రిటిషు వారియొక్క అధిక ప్రసంగము'' అని నాయకులందరు చెప్పుకొనిరి ,,దీని నవశ్యముగా బహిష్కరింతుము'' అని మితవాదులుకూడ నొప్పుకొనిరి. ఇంక అతివాదుల విషయము చెప్పవలయునా! అయితే దీని బహిష్కరించుటెట్లు, మనలో నైక్యతలేక పోయెనే! కావున హిందూ మహమ్మదు తగవులు మానునట్లుగా నొక ముఖ్య తీర్మానము గావించిరి.

ఇంతటిలో కాంగ్రెసు నిలుపలేదు. బ్రిటిషు వారికి బుద్ధి వచ్చునట్లుగా బ్రిటిషు వస్తువుల నన్నింటిని బహిష్కరింప వలెనని తీర్మానించిరి. మహాత్ముడు కాంగ్రెసులో నుండిన దీని నొప్పుకొని యుండడు. కాని దేశమిప్పుడు మహాత్ముని యథాప్రకారము గౌరవించుచున్నను వారి సూత్రములనుండి దూరముగా పోవుచున్నది. కావున బ్రిటిషు వస్తు బహిష్కారమాలోచింప బడెను.

ఇక్కడనుండు కాంగ్రెసునకు సంతృప్తి కాలేదు. ,,సంపూర్ణ జాతీయ స్వాతంత్ర్యము కాంగ్రెస్సుయొక్క నిర్ణయము'' అని యొక ముఖ్య తీర్మానమును గావించెను.

ఇంతవరకు కాంగ్రెస్సు ,,బ్రిటిషు సంబంధము తోకూడిన స్వాతంత్ర్యము'' కోరుచుండెను. ఈ కోరిక యొకవిధముగ భీతిచేతనే యుండుట కావచ్చునని యిప్పుడు తెలియుచున్నది. ,,ఇక ముందు మాయొక్కయు ఇంగ్లీషువారిలో నేలాటి సంబంధములేని స్వాతంత్ర్యము'' అని కుంటాపనముగా కాంగ్రెసు నిర్ణయించెను. ఈ తీర్మానముకూడ రాయల్ కమిషనుకు జవాబుగా నేర్పడినది.

ఇంకను విశేషముల కన్నను ఇంతవరకు కాంగ్రెస్సుకూ పన మందమైక మువలె తీన సంగతులగుతించినదే చూలోచించు చుండెను. కాని యీ కాంగ్రెస్సులో చీనా విషయమై ని తీర్మానము క్రొత్త దారి చూపుచున్నది. మనదృష్టి నేడు మన పొలిమేరను దాటినది. చీనాతో సఖ్య భావమును జూపుటవలన మన మితులకు సహాయము చేయవలెనని వారమైనను నితరుల సానుభూతి నపేక్షించు వారమైతిమి. ఇదే ప్రకారము మాఘను చక్రవర్తి కృతజ్ఞతా సందేశమంపుట దృష్టి పై కాల్పనుమను జిల్లడించుచున్నది. మరియు బ్రిటిషు ఇండియా ప్రభుత్వమువారు అధ్వచ పరిపాదులలోను సింగపూరు రేవులోను సైన్య నౌకాదళముల భయంకరముగా వృద్ధిచేయుట నాగామి యుద్ధ చిహ్నములనియు, నట్టి పద్ధతులకు మేము నొప్పుకొనమనియు, తీర్మానము చేయుటయు గమనింపదగి యున్నది.

కాంగ్రెసు హిందూ మహమ్మదు తగవులలోనన్నియు తగిన యేర్పాటుల చేసె ననవచ్చును గాని యొక ముఖ్య విషయమందు మాత్రము అనుమానాస్పదముగా తాత్కాలికముగా నేర్పాటు చేయుట సరియైనది కాదు. హిందువులు నిష్కర్షముగా మసీదులముందు వాద్యములు వాయించవచ్చును, మహమ్మదులు ఆవులు భక్షింపవచ్చును, అనిన బాగుండెడిది. అటుగాక యనుమానముగా సూచిన తీర్మానము మన శత్రువులకు మనలో కలహముల నుత్పత్తి చేయుట కవకాశ మిచ్చుచున్నది.

మొత్తముమై కాంగ్రెస్సు క్రొత్త దారి తీసినది. రానురాను చాల తీక్షణముగోనికి వచ్చు సూచనలున్నవి. ప్రత్యాగ్రహమును లాగు మహాత్ము డూరకున్నాడు. సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానము, బ్రిటిషు వస్తు బహిష్కారము సంపూర్ణ సాత్వికము కాదవు.

ఇంతియకాక కాంగ్రెసు నాయకులగు కొందఱచే నేర్పాటు చేయబడిన ప్రజాస్వామ్య మహాసభ (Republic Congrss) కాంగ్రెసుకన్న నొక యడుగు ముందు వేసియున్నది. సామ్రాజ్యత్వము (Imperiali sm) పూర్తిగా దల్ల్రొక్క నేర్పడినది. మహాసభ కిని నాయకు డిటీవల రష్యానుండి వాపసు వచ్చిన యువకుల కత్యంత ప్రతి పాత్రుడైన జవాహిర్ లాల్ నెహ్రూ. మొత్తముమై కాంగ్రెసులో ననేక విశేషములు సంభవించినవి. తలచిన దానికన్న నెక్కువ రెట్లు త్యాగము ప్రబలినది. భావి పరిణామ మెట్లో చూడవలసి యున్నది.

హైదరాబాదు బజారు ధరలు.

వేలూరి లింగయ్య అండ్ సన్సు

వర్తకులు, కమిషన్ ఏజెంట్లు

బేగంబజారు హైదరాబాదు. (దక్షిణ)

ధరలన్నియు హాలీలు.

పల్లా ౧-౨౧ సేర్ల తూకం

సేరు-౮౦ తులములు.

(పుష్య బ॥ ౮)


పెద్దకందిపప్పు	రూ॥ ౨౯ ౭ ౯
చిన్నకందిపప్పు క్రొత్తవి	౨౯ ౯ ౧
సాంబరాంబియ్యము	౨౮ ౦ ౯
కాకినాడబియ్యము పాతవి	౨౯ ౦ ౯
యేలాయితు పలుకు పెద్దది	౨౨ ౧౨
కేకుసన్నబియ్యము క్రొత్తవి	౨౨ ౦ ౯
గవుడబియ్యము క్రొత్తవి	౨౦ ౦ ౯
పినోడిబియ్యము	౫౦ వరకు
అనుకోటుబియ్యము పాతవి	౨౯ ౦ ౯
రామసాగరాలు పాతవి	౨౮ ౦ ౯
సన్నమిరిచి క్రొత్తవి	౩౦ ౪౦ వరకు
అంకపప్పు	౧౯ ౧ ౯
మినుములు క్రొత్తవి	౧౮ ౦ ౯
శనగలు క్రొత్తవి	౨౦ ౧ ౯
జొంకలు	౧౫ ౪ ౦
యెఱ్ఱగోధుమలు దేశంవి	౨౮ ౦ ౦
శరబతిగోధుమలు	౨౫ ౦ ౦
బన్సీగోధుమలు మంచివి	౨౯ ౦ ౦
మక్కగోధుమలు	౨౩ ౦ ౦
జలాలియగోధుమలు	౨౮ ౦ ౦
పచ్చజొన్నలు	౧౧ ౦ ౦
ఉల్లిగడ్డ	౪ ౦ ౦
నువ్వులు తెల్లవి	౩౫ ౦ ౯
పెసలుపల్లవి పచ్చవి క్రొత్తవి	౧౩ ౦ ౬
గడ్డినువ్వులు	౨౨ ౦ ౦
తెల్లవులువలు	౧౧ ౦ ౯
నల్లవులువలు	౧౦ ౦ ౯
పసుపు	౨౯ ౦ ౯
బెల్లము	౨౩ ౦ ౯
కందులు	౨౦ ౦ ౯
ఆలుగడ్డలు	౧౮ ౧౨
చింతపండు	౨౯ ౦
కుసుములు	౬ ౦
మెంతులు శేరు౧	౩౪ ౦
అమృతం శేరు౨	౬౪ ౦
ధనియాలు శేరు౧	౫ ౦
మంచినూనె శేరు౨	౬౪ ౦
ఎల్లిగడ్డ శేరు౨	౫ ౦
నెయ్యి నం ౧. శే ౪౦	౬౦ ౦
నెయ్యి నం ౨. శే ౪౦	౪౦ ౦
అల్లం శే ౧౨	౦ ౯
వెండి తు ౧౦౦	౪౦ ౦
బంగారంతులం ౧	౨౬ ౯
సావరను కంపెని	౦ ౯
నోట్లు	౧౮౪ ౯
పొంటి	౧౮ ౧౨

రెడ్డిసోదరుల పూర్వౌన్నత్యము

శ్రీ శేషాద్రి రమణకవులు

ఆంధ్ర దేశమునకు రెడ్డి మహాశయులు గావించిన సేవ మహత్తరమైనది. అదృష్ట వశమున మేము రెడ్డిపుల సిరయు చంద్రికలయందు బొబ్బగొనుట తటస్థించుటచే రెడ్డి వీరులు దేశమునకు భాషకు ఎంత ప్రాచీన కాలమునుండి సేవా వ్రతమున దీక్షవహించిరో గ్రహింప నవకాశము చిక్కినది. ఆంధ్ర కర్నాట మహారాష్ట్ర దేశముల నేక హేలగా పాలించి సుప్రసిద్ధులైన రాష్ట్రకూటులే రెడ్డి తెగవారికి పూర్వులు. రాష్ట్రకూటులు సామాన్యులు గారు. పూర్వ చాళుక్య రాజ్యమును విస్తారము జేసి స్వాతంత్ర్యము ప్రకటించిన గౌరవము రాష్ట్రకూటులకే దక్కినది. హంపి విద్యానగరము నందలి యొక శాసనములో రెడ్డివారు రాష్ట్రకూటులనియే చెప్పబడినది. దత్త మండలములలో ప్రసిద్ధమగు రేనాడు ప్రాచీననామము రెడ్డినాడు కావచ్చు. రెడ్డివారు చంద్రవంశ క్షత్రియులనుటకు గూడ గొప్ప యాధారములు గలవు. వీరి పూర్వులు చాళుక్యులు చోళులు లోనగు రాజకుటుంబములతో సంబంధ బాంధవ్యములు జరిపిరి. కాకతీయులు ఓరుగంటిలో రాజ్యము స్థాపించినప్పటికి దాదాపు రెడ్డివారు వారి సైన్యముల గొలుపాయి సేనానాయకత్వము ధరించి విలసిల్లి నీతిలో నచ్చిరి. రెడ్డివారి జాతియంత చాల ప్రశంసాపాత్రమైనది. వారివారి నివాసములబట్టి తెగ లేర్పరచికొనిరి. ఒక తెగవారింకొక తెగవారితో సంబంధ బాంధవ్యములు జరుపుకొనరు. ఒక్కొక్క తెగలో గుంపు అను పేరుతో గొప్ప శాఖలుండి యింత విస్తృతములు కలవు. సంతు అనుసంఘమునందే నాలుగు కుటుంబములు చేరియుండును. వీరిలో వీరు పరస్పర పరిణయము నే ఆధారము చేసికొని వివాహములాడుటచే నిజాతియందు సాంకర్యము నంకురించుటకే తావులేక పోయినది. రెడ్డి సంస్థానములు పెక్కు అంతరించినవి. ఉన్నవానిలో జటప్రోలు దేశసేవయందు ప్రాచీనమైనది ప్రధమగణ్యము. గద్వాల సంస్థానము రెడ్డివారి ప్రత్యేక ప్రాముఖ్యమునకు నిదర్శనముగా ఏ సంస్థానము ఎనిమిది వందల సంవత్సరముల కాలమునుండి సుప్రసిద్ధముగా నున్నది. కొండవీటి రెడ్లు దేశమునకు భాషకు గావించిన సేవ మరువరానిది. దేశమును యవన సముద్రమగ్నము గాకుండగా వాడి వర్ణాశ్రమ ధర్మముల నిర్వహించిరని చెప్పబడిన రెడ్డివీరుల తామ్ర శాసనములు కన్నుల కద్దుకొన దగియున్నవి. శ్రీనాథుడు బమ్మెర పోతన నిశ్శంక కొమ్మనామాత్యుడు, ఎఱ్ఱాప్రగడ లోనగు మహాకవులు రెడ్డి బిడ్డలగుట వారి జీవితము గడపి వాఙ్మయసేవ గావించి ధన్యులైరి. గద్వాల సోమభూపాలుడు, వనపర్తి అష్టభాషా గోపాలరావుగారు, దోమకొండ మల్లారెడ్డిగారు, ప్రాతఃస్మరణీయ కృష్ణభూపాలుడు భాషకు గావించిన సేవ యెన్నటికిని మరువజాలము.

వారు కట్టించిన ఆలయములు దుర్గములు కోటలు ఎంతేని శాసనములు నేటికి శిష్టములై పూర్వ ప్రతిభకు జ్ఞాపకమునకు నెత్తుచున్నవి. ఇంకను రెడ్డివీరుల ప్రశస్తికి కార్యక్రమములు జూపి విపులముగ నుపన్యసించుటకు అవకాశములు గలవు గాని యిచట రాజకీయములకు అభావములు వ్యాసకాలములకు నని విరమించెదను. మా పూర్వులు గొప్పవారని మనము తలయెత్తుట యుక్తము గాదు. పూర్వులయొక్క గొప్పతనములో గొంతైనను మన మార్జింప వలయును. శేషాద్రి రెడ్డివంటి భాషాభిమానులు నేడు రెడ్డి వంటి అభిమానులు అని తెలిపినంత పేరమాతలు మేమారసిరి. వంటి సాహిత్య వినోదములు మాలో చెప్పదొందరు వార్తలో యూహించికొనుడు. పరాక్రమ మంతము లేకపోయినను అంతము అను ఆంధ్రజాతీయతా చిహ్నము నీరలో గొందరు నెమరగ బట్టుటలేదు. మన నవీనోత్సవములు నేటి వుట వంగేలు దూరముతో మేలితో వీరాను ప్రార్థింపగా హిందూ మతీయ వేష భాషలలో మునిగితేలుచు వారి సౌభాగ్యమును మఱచుచున్నారు. మధుర తరమగు మాతృభాషా పారస్యమును గ్రహించుటలేదు. అంధ్రులలో రెడ్డివారి వ్యక్తిత్వము ప్రశంసాపాత్రమైనది. పూర్వాచారములు సంప్రదాయములు కాపాడ్కొనిన యీ కాలమునందు గూడ రాష్ట్రములందు రెడ్డివారి ప్రతిష్ఠ ప్రశంసాపాత్రముగా నున్నది. స్వార్థత్యాగులై నిరాడంబరులై జాతీయ వేషభాషలలో గోలకొండ పత్రిక నద్వితీయముగా నిర్వహించు ప్రతాపరెడ్డిగారు మా తెనుగులోని వారు. వారికి తాముగూర్చిన సేవయందు కుంభారెడ్డిగారు నెలకొల్పిన కావాలి ఫా



[illegible]

శాసనసభా బహిష్కారము

[illegible]

[illegible]

REG No N 45

REG No M 21

గోలకొండ పత్రిక.
ట్రూపుబజారు హైదరాబాదు, దక్కను.
సంవత్సరము చందా రు. ౭-౦-౦
అర్ధ సంవత్సరము ,, , ౩-౧౨-౦
విడి ప్రతికి ౦-౧-౮

శ్రీయుత

STAMP

Printed and Published by K. Balakrishna Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn